తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, ఫిబ్రవరి 6, 2025 | సంపుటి-1 సంచిక-56 పేజీలు - 10

The Largest Readers Local Digital




కబ్జాదారు తన కుమారుడి పేరుపై పొందిన నకిలీ పట్టా సర్టిఫికెట్

# నకిలీ సర్టిఫికెట్‌తో...
# మాయాజాలం!

## వెలుగు చూస్తున్న భూస్వామి లీలలు

- కాసాల ప్రభుత్వ భూమిపై కబ్జాదారు కుట్ర
- డూప్లికేట్ సర్టిఫికెట్‌తోనే కేసు దాఖలు
- నకిలీ సర్టిఫికెట్‌గా తేల్చిన రెవెన్యూ అధికారులు
- నిరుపేదలపైనే పాలకులు, అధికారుల జులుం
- కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న ప్రజాప్రతినిధులు

వివరాలు 3లో

శతకోటి కుట్రలకు... అనంతకోటి ఉపాయాలు అన్నట్లుగా కబ్జాదారులు నకిలీ పత్రాలను సృష్టించి అధికారులనే కాదు... న్యాయస్థానాన్ని సైతం బురిడీ కొట్టిస్తున్నారు...ఎలాగైనా భూమి సొంతం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో అసలైన లబ్దిదారుని మంజూరు చేసిన సర్టిఫికెట్ స్థానంలో పేరు, సర్వే నంబర్ మార్చి నకిలీ సర్టిఫికెట్ తయారు చేసి న్యాయం కళ్లు మూసుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారు..దర్జాగా తానే కోర్టులో కేసు వేసి నిజాయితీని నిరూపించుకోవాలని ప్రయత్నించగా అధికారులు నకిలీ సర్టిఫికెట్ వ్యవహారం బయటపెట్టడంతో అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది... హత్నూర మండలం కాసాల గ్రామంలోని సర్కారు భూమి భాగోతం తవ్వుతున్నా కొద్దీ కొత్త కోణాలు బయటపడుతున్నాయి. ఇందులో విచిత్రమైన విషయం ఏమిటంటే పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటే తరిమివేసిన నాయకులు, అధికారులు... నకిలీ పత్రాలతో ఆ భూమి నాదంటూ కేసు వేసిన సదరు భూస్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకోక పోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏళ్ళ తరబడి కోర్టులో కేసును నడిపిస్తూ ఎలాగైనా భూమి కాజేయాలనే దురుద్దేశ్యంతో భూస్వామి చేస్తున్న ప్రయత్నానికి రాజకీయ నాయకుల, అధికారుల అండదండాలు కూడా మెండుగానే ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇండ్లు, జాగా లేని నిరుపేదలకు ఆ స్థలాన్ని కేటాయించాలని మరోమారు ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

(హత్నూర-సిరిన్యూస్)



అసలైన లబ్ధిదారుని పట్టా సర్టిఫికెట్



# బీసీ కులగణనతో సామాజిక న్యాయం

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ
- ముదిరాజులని బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చడనికి కృషి
- ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తా
- మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు

4



10

## కేంద్రీయ విద్యాలయానికి భూ సేకరణ

- అనువైన స్థలాన్నిగుర్తించాలి
- అధికారులను ఆదేశించిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

## రైతుపై పత్తి మిల్లు యాజమాన్యం దాడి

- రైతుకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు
- ఆందోళనకు దిగిన గ్రామస్తులు..
- క్షమాపణలు చెప్పిన యాజమాన్యం.. ఆందోళన విరమణ

4

## సైబర్ నేరాలతో జాగ్రత్త

- మొబైల్ ఫోనే కొంప ముంచుతుంది
- నేరాలపై విద్యార్థుల అవగాహన అవసరం
- సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్

10



## నేడు గుమ్మడిదల బంద్

- అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ కు పిలుపు
- ప్యా రా నగర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు నిరసన

2

# ప్యారానగర్‌లో డంప్ యార్డు రగడ!

- వందల టిప్పర్లతో చెత్త తరలింపు
- వామపక్షాల నిరసన కార్యక్రమం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్
- భారీగా మోహరించిన స్పెషల్ పోలీసులు

పచ్చని చెట్ల మధ్య చెత్తాచెదారం నింపడాన్ని నిరసిస్తూ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామ పంచాయతీలోని ప్యారా నగర్ గ్రామంలో డంప్ యార్డును ఏర్పాటు చేస్తున్నారు. డంప్ యాడ్ ఏర్పాటును గుమ్మడిదల మండల ప్రజలు వ్యతిరేకిస్తు గతంలో నిరసన చేపట్టారు. హైదరాబాద్ నుండి వందల సంఖ్యలో చెత్తతో నిండిన జీహెచ్ఎంసీ వాహనాలు మంగళవారం అర్ధరాత్రి డంప్ యాడ్ కు చేరుకున్నాయి.. ముందస్తుగా స్థానికంగా ఉన్న బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. డంప్ యార్డుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

2

- గుమ్మడిదల రూరల్ /నర్సాపూర్, (సిరిన్యూస్)

## డంప్ యార్డును ఆపేయండి

- ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సిగ్గుచేటు
- స్థానికుల ఆవేదన ప్రభుత్వానికి ఎందుకు అర్థం కావడం లేదు
- నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి

6



# ప్యారానగర్‌లో డంప్ యార్డు రగడ!

- వందల టిప్పర్లతో చెత్త తరలింపు
- వామపక్షాల నిరసన కార్యక్రమం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అరెస్ట్
- భారీగా మోహరించిన స్పెషల్ పోలీసులు



## గుమ్మడిదల బస్టాండ్ వద్ద

గుమ్మడిదలలోని బస్టాండ్ వద్ద భారీ స్థాయిలో పోలీసులు మోహరించారు. ఏ రాజకీయ నాయకుడైన డ్రంపు యాడ్ గురించి ప్రస్తావన తీసుకొస్తే వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలియడంతో గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎవరైనా రోడ్డుపైకి పోవాలంటే భయపడ్డారు.

## నల్లవల్లిలో 144 సెక్షన్ విధింపు

నల్లవల్లి గ్రామంలో 144 సెక్షన్ విధించారు. పోలీసులు భారీగా మోహరించి ప్రధాన కూడలి గుండా ఎవరు తిరగకుండా కట్టడి చేశారు. ఎవరైనా డంపు యార్డుకు వ్యతిరేకంగా ముందుకు వస్తే వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు. గ్రామాలలోని ప్రధాన కూడలి వద్ద పోలీసులు భారీ స్థాయిలో మోహరించారు.



**గుమ్మడిదల రూరల్ /నర్సాపూర్, ఫిబ్రవరి 5(సిరిన్యూస్)ః** పచ్చని చెట్ల మధ్య చెత్తాచెదారం నింపడాన్ని నిరసిస్తూ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామ పంచాయతీలోని ప్యారా నగర్ గ్రామంలో డంప్ యార్డును ఏర్పాటు చేస్తున్నారు. డంప్ యాడ్ ఏర్పాటును గుమ్మడిదల మండల ప్రజలు వ్యతిరేకిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రధాన రహదారి పైన రాస్తారోకో చేసి డంప్ యాడ్ ఏర్పాటును విరమించుకోవాలంటూ గతంలో నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ గత ప్రభుత్వం హయాంలో డంప్ యాడ్ ఏర్పాట్లుకు అనుమతి ఇవ్వడం జరిగింది. దీంతో హైదరాబాద్ నుండి వందల సంఖ్యలో చెత్తతో నిండిన జిహెచ్ఎంసి వాహనాలు మంగళవారం అర్ధరాత్రి డంప్ యాడ్ కు చేరుకున్నాయి ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందన్న విషయము ముందుగానే పోలీసులు గ్రహించి స్థానికంగా ఉన్న టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఎలాంటి అల్లర్లు కాకుండా ముందస్తు అరెస్టు చేసి భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒకవైపు అరెస్టులు మరొకవైపు డంప్ యార్డు పనులు అర్ధరాత్రి చురుకుగా సాగుతున్నాయి. ఈ విషయంలో ప్యారానగర్ నల్లయయాడ్ కు వ్యతిరేకంగా ధర్నా రాస్తారోకో ప్రజలు దిగారు. అక్కడే భారీగా మోహరించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## నర్సాపూర్‌లో నిరసన

ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ నర్సాపూర్ పట్టణ బస్టాండ్ ముందు నియోజకవర్గం అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు మెదక్-హైదరాబాద్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. రహదారిపై వాహనాలు కిలోమీటర్ పొడవునా నిలిచిపోయాయి. పచ్చని అడవిలో రాత్రి హైదరాబాద్ నుండి నుండి వందల లారీలలో చెత్త అడవి ప్రాంతంలో డంపింగ్ చేస్తున్నారు. వర్షాకాలంలో వ్యర్థ పదార్థాలు వర్షానికి కొట్టుకు వచ్చి నర్సాపూర్ రాయరావు చెరువులోకి వస్తుందన్నారు. నర్సాపూర్ ,హైదరాబాద్ రోడ్డు పై వెళ్లే ప్రజలకు దుర్వాసన వస్తుందని, నర్సాపూర్ పట్టణ పరిసర ప్రజల ఆరోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకుడు రమణ, గోడ రాజేందర్ , అంజి తదితరులు ఉన్నారు.

## నల్లవల్లి గ్రామస్తులను పరామర్శించిన ఎమ్మెల్యే

డంపు యాడ్ నిర్మాణం చేపట్టడంతో నిరసన వ్యక్తం చేసి ఆందోళన చేస్తున్న నల్లవల్లి గ్రామస్తులను పరామర్శించేందుకు వెళ్లిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డిని అరెస్టు చేశారు. బుధవారం గుమ్మాల మండలంలోని నల్లవల్లి గ్రామంలో డంప్ యాడ్ నిర్మాణం చేపడం జరుగుతున్న విషయమై గ్రామస్తులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రెడ్డి అక్కడికి చేరుకున్నారు విషయం తెలిసిన వెంటనే గ్రామంలో 144 సెక్షన్ అమలవుతున్నందున సునీత రెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఎమ్మెల్యేను అరెస్టు చేయడంతో టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులకు మధ్య పోలీసులతో వాగ్వివాదానికి దిగినారు దీంతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొన్నది.



## మంత్రికి వినతి పత్రం ఇచ్చినా వృధా

నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ లో డంప్ యాడ్ ఏర్పాటును చేయవద్దంటూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు స్థానిక నాయకులు వినతి పత్రాన్ని ఇచ్చి ఏర్పడే సమస్యలను వారికి వివరించారు. అయినప్పటికీ అధికారులలో ఎలాంటి మార్పు రాకుండా డంప్ యార్డు నిర్మాణం చేపట్టుతున్నారు. ఈ డంపు యార్డ్ ఏర్పాటుతో ప్రజలలో పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఏర్పడింది. మున్సిపాలిటీగా ఏర్పాటు జరిగిన వెంటనే ఈ పరిణామం చోటు చేసుకోవడం ప్రజలలో ఆందోళనకు గురవుతున్నారు.

## నేడు గుమ్మడిదల మండలం బంద్

గుమ్మడిదల మండలంలోని ప్యారా నగర్ లో అక్రమ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో అన్ని పార్టీలు గురువారం బంద్ కు పిలుపునిచ్చారు. అన్ని పార్టీలు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా షాపులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు బంద్ పాటించి బంద్ లో పాల్గొనాలని కోరారు.




కాసాల గ్రామంలోని ప్రభుత్వ భూమి

# నకిలీ సర్టిఫికెట్‌తో...
# మాయాజాలం!

- వెలుగు చూస్తున్న భూస్వామి లీలలు
- కాసాల ప్రభుత్వ భూమిపై కబ్జాదారు కుట్ర
- డూప్లికేట్ సర్టిఫికెట్‌తోనే కేసు దాఖలు
- నకిలీ సర్టిఫికెట్‌గా తేల్చిన రెవెన్యూ అధికారులు
- నిరుపేదలపైనే పాలకులు, అధికారుల జులుం
- కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న ప్రజాప్రతినిధులు

**శతకోటి కుట్రలకు.. అనంతకోటి ఉపాయాలు అన్నట్లుగా కబ్జాదారులు నకిలీ పత్రాలను సృష్టించి అధికారులనే కాదు.. న్యాయస్థానాన్ని సైతం బురిడీ కొట్టిస్తున్నారు.. ఎలాగైనా భూమి సొంతం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో అసలైన లబ్దిదారుని మంజూరు చేసిన సర్టిఫికెట్ స్థానంలో పేరు, సర్వే నంబర్ మార్చి నకిలీ సర్టిఫికెట్ తయారు చేసి న్యాయం కళ్లు మూసుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారు.. దర్జాగా తానే కోర్టులో కేసు వేసి నిజాయితీని నిరూపించుకోవాలని ప్రయత్నించగా అధికారులు నకిలీ సర్టిఫికెట్ వ్యవహారం బయటపెట్టడంతో అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది.. హత్నూర మండలం కాసాల గ్రామంలోని సర్కారు భూమి భాగోతం తవ్వుతున్నా కొద్దీ కొత్త కోణాలు బయటపడుతున్నాయి.**

(హత్నూర-సిరిన్యూస్)

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 336 లో గల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని సిరి దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. ఆ భూమిపై కన్నేసిన సదరు భూస్వామి ఎలాగైనా ఆ భూమిని దక్కించుకునేందుకు భారీ స్కెచ్ వేశారు. అందులో భాగంగానే నకిలీ పట్టా సర్టిఫికెట్ పొంది పాగా వేయడానికి కుట్ర పన్నారు. సర్వే నంబర్ 336లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఎలాగైనా భూమిని పొందాలని కుట్రకు తెరలేపారు.


కబ్జాదారు తన కుమారుడి పేరుపై పొందిన నకిలీ పట్టా సర్టిఫికెట్



## నకిలీ పట్టా సర్టిఫికెట్‌తో కబ్జాకు యత్నం..

కాసాల గ్రామంలోని సర్వే నంబర్ 137/1 లో ప్రొసీడింగ్ నంబర్ బి/509/09 ద్వారా సంకు సాబాష్ అనే లబ్దిదారునికి నాలుగు గుంటల భూమిని రెవెన్యూ అధికారులు అసైన్డ్ చేయడం జరిగింది. ఈ సర్టిఫికెట్‌ను ఆధారం చేసుకొని సదరు భూస్వామి సర్వే నంబ ర్ 336/108లో ఎలాగైనా భూమిని కొట్టేయాలని తన కుమారుడైన మల్కాపురం సాయినాథ్‌గౌడ్ పేరు మీద ప్రొసీ డింగ్ నంబర్ బి/509/09 ద్వారా రెండు ఎకరాల భూమి కేటాయించినట్లుగా నకిలీ పట్టా సర్టిఫికెట్‌ను సృష్టించారు. రెండు ఎకరాలకు సంబంధించి పట్టా పాసుపుస్తకం నంబర్ 888 ద్వారా పొందారు. అనుకున్నదే తడవుగా అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో గుడిసెలు వేసుకున్న నిరుపేదలను తరిమికొట్టారు. అయితే నిరుపేదలు, సీపీఎం పార్టీ నాయకులు ఉద్యమం ఉధృతం చేయడంతో ఆ స్థలం ప్రభుత్వ భూమిదని బోర్డులు పెట్టారు. దీంతో సదరు భూస్వామి తనవద్ద ఉన్న నకిలీ సర్టిఫికెట్‌తో కోర్టులో దావా వేస్తూ రెవెన్యూ అధికారులను పార్టీ చేయడం జరిగింది. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు ఓఎస్ నంబర్ 18 తేదీ 1.5.2018లో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో అప్పటి రెవెన్యూ అధికారులు సదరు భూస్వామి పొందిన భూమి సర్కారు భూమని, అంతేగాకుండా అతను దాఖలు చేసిన పట్టా సర్టిఫికెట్ నకిలీదని స్పష్టం చేస్తూ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం కేసు ఇంకా కోర్టు పరిధిలోనే కొనసాగుతుంది.

## పోరాటాల భూమికి రక్షణేది ?

కాసాల గ్రామంలోని సర్వే నంబర్ 336లో 2007లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాడిన విషయం తెలిసిందే. రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు తెచ్చిన ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా అప్పటి పాలకులు పేదలపై లాఠీ ఝుళిపించారు. వారు వేసుకున్న గుడిసెలకు నిప్పు పెట్టి బూడిద చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని పేదలపై రాద్ధాంతం చేసిన పాలకులు, అధికారులకు నకిలీ సర్టిఫికెట్లతో మోసం చేసి దర్జాగా భూమిని కాజేయడానికి ప్రయత్నిస్తున్న కబ్జాదారులపై ఎలాంటి క్రిమినల్ చర్యలు తీసుకోలేదు. భూస్వామి వేసిన కేసుపై రెవెన్యూ అధికారులు నకిలీ సర్టిఫికెట్ వ్యవహారం బయటపెట్టినా కోర్టు నుండి ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఏళ్ళ తరబడి కేసు నడుస్తుండగా, అధికారులు మాత్రం కోర్టు వ్యవహారంగా పరిగణిస్తూ ప్రభుత్వ భూమి రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వ భూమి అని తెలిసినా, కబ్జాదారునికి కేటాయించలేదని తెలిసినా శాఖాపరమైన చర్యలకు పూనుకోక పోవడం వెనుక రాజకీయ పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో చర్యలు తీసుకొని కాసాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగాకుండా ఏళ్ళ తరబడి ఉద్యమం చేసిన నిరుపేదలకు ఆ భూమిని కేటాయించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


అసలైన లబ్ధిదారుని పట్టా సర్టిఫికెట్.



## ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

**వెల్దుర్తి ఫిబ్రవరి, 5 సిరి న్యూస్:** వెల్దుర్తి గ్రామంలో గల ఆర్.ఎం.పి పి.ఎం.పి చికిత్సలయాలను బుధవారం జిల్లా డిఈఎంఓ శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు అలాగే ల్యాబ్ లను కూడా పరిశీలించారు ల్యాబ్ లను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్.ఎం.పి పి.ఎం.పి చికిత్సలయాలను కూడా శుభ్రంగా ఉంచాలని ఆర్ఎంపీలు పీఎంపీలు ఇంజక్షన్లు ఇవ్వడానికి వీలు లేదని కేవలం ప్రథమక చికిత్స చేయాలని శ్రీనివాస్ సూచించారు ఇకముందు ఆర్.ఎం.పి పి.ఎం.పి చికిత్సలయాల్లో ఇంజక్షన్లు కనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- హెటిరో పరిశ్రమ సీనియర్ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 5 సిరి న్యూస్** చదువుతోపాటు ఆటలలో మంచి ప్రావీణ్యమును సంపాదించాలని హెటిరో పరిశ్రమ సీనియర్ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మున్సిపాలిటీలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం నాడు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ప్రావీణ్యం సంపాదించాలని అన్నారు. చదువుతోపాటు ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాల స్థాయిలో చక్కగా చదివి ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని అన్నారు. మండల ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు మాట్లాడుతూ విజేతలకు ప్రతి సంవత్సరం ప్రతి పాఠశాలకు ఈ విధంగా కనీస వసతులు తీరుస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు వారిని అభినందించారు వారి సేవా దృక్పదము సమాజానికి ఎంతో అవసరం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం భాస్కర్ రావు, సంపత్ శ్రీనివాస్, ప్రసాద్, విశ్వనాథ్, యేసు పాదం, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీసీ కులగణనతో సామాజిక న్యాయం



- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ
- బీసీల, ముదిరాజుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారు
- ముదిరాజులని బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చడనికి కృషి
- ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తా
- మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్)** ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తానని.. ముదిరాజులని బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన తో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలో సాయి కృష్ణ గార్డెన్ లో ముదిరాజ్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంకల్ప భేరి సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ కులగణన తో బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా లబ్ది చేకూరుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ముఖ్యంగా ముదిరాజులకు పెద్ద ఎత్తున అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ముదిరాజ్ సోదరులు వినియోగించుకుని రాజకీయంగా ఎదగాలని సూచించారు. బీసీ కులగణన చేయడంతో బీసీల జనాభాలో ముదిరాజ్ ల శాతం తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువగా ఉందని తేలిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. చాలా రోజులుగా ముదిరాజ్ సోదరులు కోరుతున్న బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే డిమాండ్ ను సీఎం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది అని మన దీర్ఘ కాలిక డిమాండ్ పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. బీసీ కులగణన నిర్వహించి బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దేశ,రాష్ట్ర నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గానికి తెలంగాణ బీసీ సమాజామంతా రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ముదిరాజ్ అధ్యక్షులు మన గ్రామాల అధ్యక్షులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# రైతుపై పత్తి మిల్లు యాజమాన్యం దాడి

- రైతుకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు
- ఆందోళనకు దిగిన గ్రామస్తులు..
- క్షమాపణలు చెప్పిన యాజమాన్యం.. ఆందోళన విరమణ

**నారాయణఖేడ్: ఫిబ్రవరి 5 (సిరి న్యూస్)** కంగ్టి మండలం వడగమాలో రాత్రి పత్తి మిల్లు యజమానితో మాట్లాడడానికి వెళ్లిన నాగూర్ బి గ్రామానికి చెందిన రైతు ఉమాకాంత్‌పై కాటన్ మిల్లు యాజమాని మేనల్లుడు నిలేష్, అకారణంగా దాడి చేయగా రైతు తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు అదే రాత్రి పత్తి మిల్లు వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పత్తి మిల్లు యజమానితో రైతులకు క్షమాపణ చెప్పించారు. దాంతో రైతులు ఆందోళన విరమించారు. గాయాలైన ఉమాకాంతుని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.



# కంచలేని ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు





- పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 5, సిరి న్యూస్ :** వెల్దుర్తి మండల కేంద్రంలో ఎక్కడ చూసినా కంచలేని ప్రమాదకరపు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు దర్శన మిస్తున్నాయి. వీటిని విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని దుకాణదారులు, స్థానిలకులు మండిపడుతున్నారు. మండల



కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ ఆట స్థలం పక్కన కంచలేని ప్రమాదకరపు విద్యుత్ ట్రాన్స్ఫారం ఉందని పాఠశాలకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తిరిగి మళ్ళీ ఇంటికి వచ్చే వరకు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో కూడా కంచలేని ట్రాన్స్ఫారం ఉందని వాటికి సంబంధించిన వైర్లు మొత్తం కిందికి పాదచారులకు తాకేటట్టు ఉన్నాయని పక్కనే నిత్యం రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్, బట్టల షాప్ లో ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అధికారం స్పందించి ఇట్టి ట్రాన్స్ఫారం కూడా కంచ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి షాపింగ్ కాంప్లెక్స్ పక్కన కూడా విద్యుత్ ట్రాన్స్ఫారం కింద పడే లాగ ఉందని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దానికి కూడా మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పాలడుగు జ్ఞానేశ్వర్ కు భారతీయ యువ పురస్కార్ అవార్డు



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) :** నాగలగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన ఎర్త్ లీడర్ పాలడుగు జ్ఞానేశ్వర్కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న భారత వికాస్-భారతీయ సంస్కృతి ఉత్సవ్- 7 లో భాగంగా జాతీయ కన్వీనర్ మాధవరెడ్డి, సి జి ఆర్ అధినేత్రి లీల లక్ష్మారెడ్డి చేతుల మీదగా భారతీయ యువ పురస్కార్ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ను శ్రీ బసవరాజ్ పటేల్ గోవింద చార్యులు అభినందించారు

# తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి



రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు పత్రం అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు

## రామాయంపేట రెడ్డి సంఘం సభ్యుల డిమాండ్.

**రామాయంపేట, ఫిబ్రవరి 5, సిరి న్యూస్:** రెడ్డి కుల సంఘం సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న ఎలియాస్ చింత పండు నవీన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రామాయంపేట రెడ్డి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం సంఘం సభ్యులు మల్లన్న పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . ఒక ప్రజా ప్రతినిధి అయి ఉండి కులాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్న మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఒకసారి జైలు శిక్ష పాలైన తన వైఖరి మార్చుకొని తీన్మార్ మల్లన్న. మరింతగా రెచ్చిపోతూ పెద్ద ఎత్తున దందాలకు, అవినీతికి కార్యక్రమాలకు తెర లేపాలని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఓసీల కల్పించిన రిజర్వేషన్లను అపహాస్యం పాలు చేస్తున్న మల్లన్న అవినీతి కర చేష్టలతో కోట్లు గడిచాడని వారు ఆరోపించారు. ఇకనైనా తీన్మార్ మల్లన్న రెడ్డి కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిచో బయట తిరగనివ్వమని సంఘం సభ్యులు హెచ్చరించారు.

# ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసనలు



**నర్సాపూర్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్):** ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ను వ్యతిరేకిస్తూ నర్సాపూర్ పట్టణ బస్టాండ్ ముందు నియోజకవర్గం అన్ని పార్టీల నాయకులకు కార్యకర్తలు మెదక్- హైదరాబాద్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. రహదారిపై వాహనాలు కిలోమీటర్ పొడవునా నిలిచిపోయాయి. గుమ్మడిదల మధ్యన పచ్చని అడవిలో రాత్రి 11 గంటల సమయం హైదరాబాద్ నుండి నుండి వందల లారీలు చెత్త అడవి ప్రాంతంలో డంపింగ్ చేస్తున్నారు. వర్షాకాలంలో వ్యర్థ పదార్థాలు వర్షానికి కొట్టుకు వచ్చి నర్సాపూర్ రాయరావు చెరువులోకి వస్తుంది. నర్సాపూర్ ,హైదరాబాద్ రోడ్డు పై వెళ్లే ప్రజలకు దుర్వాసన వస్తుంది. నర్సాపూర్ పట్టణ పరిసర ప్రజల ఆరోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు ఇంద్రసేన కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకుడు రమణ , గోడ రాజేందర్ ,అంజి తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ



**చేగుంట, ఫిబ్రవరి 5 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా డిడబ్ల్యూవో, మండల స్పెషల్ ఆఫీసర్ హైమమతి ఆకస్మిక తనిఖీ చేశారు.ఆమె ఈ సందర్భంగా మాట్లాడతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు, అనంతరం పాఠశాలలో ఉన్నటువంటి పంట గదిని సందర్శించారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,అలాగే విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి పేరు తేవాలని వారు విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తనిఖీ



**రామాయంపేట, ఫిబ్రవరి 5(సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న క్లాసులను అయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని తెలిపారు.అదేవిధంగా పదో తరగతి ఫిజిక్స్ క్లాస్ రూమ్ లో విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి ఆయన సమాధానాలు రాబట్టారు.మొత్తం మీద వచ్చే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం వేళలో జరుగుతున్న స్పెషల్ క్లాసులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం స్నాక్స్ అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**జిన్నారం, ఫిబ్రవరి 5 సిరి న్యూస్:** జిన్నారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ప్రవేశపెట్టిన బిల్లు సామాన్య ప్రజలకు ఉద్యోగస్తులకు రైతులకు ఎంతగానో మేలు జరిగింది అని అన్నారు సామాన్యుల ప్రజల పక్షాన బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అండూర్ మాజీ సర్పంచ్ కురుపల్లి నర్సింగ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దోమడుగు రమేష్, పూడూరి సుధాకర్, మద్దూరి రాజు, సిహెచ్ వెంకటేష్, బండి వెంకటేష్, సీతా రాజ్ వీరేష్, ఎం మహేష్, బూత్ అధ్యక్షులు బుక్క బిక్షపతి, పాతూరి లక్ష్మణ్, అగ్ర వెంకటేష్, ప్రవీణ్, రాజు ,గంగు లక్ష్మణ్, ప్రదీప్ యాదవ్ శివరాజ్ శివ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా కులగణన సర్వే చేపట్టాం



- బిజెపికి దమ్ముంటే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 5(సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, బిజెపి,టిఆర్ఎస్ పార్టీలు ఇందుకు సిద్ధం కావాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలన్నదే రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు నివేదిక పెట్టి ఆమోదించడం చారిత్రాత్మకమని సంతోషం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ది కోసమే బిఆర్ఎస్, బిజెపి విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. బీసీ జపం చేస్తున్న కేటీఆర్, బిసి గణనలో ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రాష్ట్రంలోని అన్ని కులాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ స్థితిగతులను బహిర్గతం చేసిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగానే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు నిరక్షానికి గురయ్యారని విమర్శించారు. బడ్జెట్లో రాష్ట్రానికి నయా పైసా ఇవ్వని బిజెపి ఇక్కడి బిజెపి కేంద్ర మంత్రులు, పెద్ద నాయకులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రం పట్ల వివక్షత చూపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పద్ధతి మార్చుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించకుంటే ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ప్రజలను ఏన్ని రకాలుగా మభ్యపెట్టినా, తప్పుదోవ పట్టించినా అవినీతి అక్రమాలకు పాల్పడిన కెసిఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయమని పెంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జంగం రమేష్ గౌడ్, గాడి పల్లి శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, ఇదుగాని శివులు, గుండు లక్ష్మణ్, జహీర్ బాగనోళ్ల మోహన్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 5 సిరి న్యూస్:** జమాత్-ఎ-ఇస్లామ్ సభ్యులు రూపొంధించిన నూతన డైరీ, క్యాలెండర్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జమాత్-ఎ-ఇస్లామ్ సభ్యులు ఉన్నారు.

# మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు



- నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలింపు

**శివంపేట్, ఫిబ్రవరి 5(సిరి న్యూస్):** శివంపేట మండలంలోని తిక్కదేవమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సామ్య తండాలో ఫిబ్రవరి 2 న మాలోతు మదన్ లాల్ అను వ్యక్తిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి చంపినారని అతని చెల్లెలు సరిత కంప్లైంట్ ఇవ్వగా దానిపై కేసు నమోదు చేసుకొని తరువాత క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, టవర్ డాటాకాల్, డాటా రికార్డులు అన్ని అనలైజ్ చేసి ఫిబ్రవరి 5 సాయంత్రం 6 గంటలకు నిందితులు ఇద్దరిని A1:మాలోత్ భారత్ సేన్ తండ్రితారాసింగ్ వయ స్సు: 24సం,లు కులం:ST లంబాడీవృతి:డ్రైవరు లింగా యిపల్లి తండా దౌల్తాబాద్మండల్ A2: మ్యాకల్ నవీన్ తండ్రి శ్రీనివాస్ వయ స్సు:29 సం,లు కులం: దొమ్మర జప్తిశివ నూర్నార్సింగి మండలం తూప్రాన్ టౌన్ శివారులోనికేఫ్కాఫీదగ్గరఅనుమానాస్పదంగా తిరుగు తుంటే పట్టుకొని వారిని విచారించినట్లు తెలిపారు. భరత్ సేన్అనే వ్యక్తి మృతుడు మదన్ లాల్ యొక్క సొంత అన్నతారా సింగ్ కొడుకు అయితే గతంలో తారా సింగ్ కుటుంబానికి , మదన్ లాల్ కుటుం బానికి భూమి తగాదాలు కలవు .అదేవిధంగా తారా సింగ్ 2016 సంవత్సరంలో ప్రమాదవశాత్తు చనిపోగా దానికి కారణం మదన్ లాల్ అని భావించి భరత్ సింగ్ఎలాగైనా అతని చంపాలని నిర్ణయించుకొని జప్తిశివ నూర్ గ్రామానికి చెందిన అతని ఫ్రెండ్ మ్యాకలనవీన్ ను కారు రెంటుకు తీసుకురమ్మని చెప్పగాఫిబ్రవరి 1 సాయంత్రం 7:45 సమయంలో తూప్రాన్ నుండి వెళ్లి దాదాపు 08:30నిమిషాల సమయంలో సామ్య తాండకు మాలోత్మదన్ లాల్ ఇంటికి వెళ్లి మాలత్ మదనాలతో మాట్లాడుకుందాం అని నమ్మించి కాళ్లుపట్టి క్రిందకులాగి పడవేసి తన వెంట తెచ్చుకున్న కత్తితో బలంగాభారత్ సేన్ వీపు బాగంలో 4 పాట్లు పొడిచినాడు. తదుపరి నవీన్ అతని గట్టిగా పట్టుకోగా భారత్ సేన్మెడ మీద కాలు పెట్టి తొక్కిపెట్టి నొక్కి చనిపోయినాడుఅని నిర్ధారించు కున్న తరువాత అక్కడి నుండి వారువచ్చినా కారులో పారిపోయినారు. నిందితులను అరెస్టు చేసి పోలీసులు రిమాండ్ తరలించారు ఈ కేసులో తూప్రాన్ సిఐ రంగకృష్ణ, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి పోలీస్ శా సిబ్బంది పాల్గొన్నారు.



మృతుడు మదన్ లాల్

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో సంకినేని మధుసూదన్ రావు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 5 ( సిరి న్యూస్) :** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సంకినేని మధుసూదన్ రావు కరీంనగర్ ,మెదక్, నిజాంబాద్, అదిలాబాద్ ఉమ్మడి నియోజకవర్గ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేయుచున్నారని యస్జిటియు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి, అరికల వెంకటేశం తెలి పారు. సంకినేని మధుసూదన్ రావు ఉపాధ్యాయ వృత్తిలో 30 సంవత్స రాలకు పైగా సేవలందించి మంచి పేరు సాధించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల రక్షణ కొరకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతో ఎస్ జి టి యూనియన్ స్థాపించి, గత ప్రభుత్వ హయాంలో నోషనల్ ఇంక్రిమెంట్ సాధించడంలో మరియు పాఠశాల సర్వీస్ పర్సన్స్ నియమించడంలో విశేషంగా కృషిచేసి సాధించారు. అలాంటి నిజాయితీ ,నిర్మలత్వం కలిగిన వ్యక్తిని మనమందరం కలిసి శాసనమండలిలో ఎస్జిటియు గొంతు వినిపించడానికి పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను నివారించి నాణ్యతను పెంపొందించడం కొరకు పైవేటు కాంట్రాక్టు, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం, నిరుద్యోగ సమస్యను నిర్మూలించడం కొరకు ,పి ఆర్సిలో వేతన వ్యత్యాసాలను ప్రాథమిక ప్రాథమికోన్నత ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడం కొరకు, తరగతికి ఒక ఉపాధ్యా యుడిని నియమించడం కొరకు, ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిని పోస్ట్ ఉండేటట్లుగా అనేక సమస్యలను సమాధానాలు సాధించడం కొరకు శాసన మండలిలో అడుగుపెడతామని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎన్నిక జరిగే 13 జిల్లాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘానికి బలమైన క్యాడర్ ఉందని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు. అదేవిధంగా వివిధ సంఘాల మద్దతు రాష్ట్రస్థాయిలో, జిల్లాల స్థాయిలో కోరడం జరిగింది. అనేక సం ఘాలు మద్దతు కూడా తెలియజేశారు. ఈనెల 07 తేదీన నామినేషన్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి ఆదరణ పొందే విధంగా మండలిలో ప్రశ్నించేగొంతు గా ఉంటానని 13 జిల్లాల్లో ఉన్న ఉపాధ్యాయ సోదరులందరూ కూడా శక్తి వంచన లేకుండా నా విజయానికి కృషి చేస్తున్నారని మధుసూదన్ రావు గారు తెలియజేశారు.

# మాష్టీ 45 కుల సంఘం ఏర్పాటు



**మెదక్ రూరల్, ఫిబ్రవరి 5 సిరి న్యూస్:** హైదరాబాద్ ఉప్పల వంక్షన్ లో గురువారం రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సభ్యులతో రాష్ట్ర మాష్టి-45 కుల సంఘం ఏర్పడింది. బుధవారం జరిగిన సమావేశంలో మొదటి సారిగా మాష్టీ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా చిన్నస్వామి ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దర్శనం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా మహేందర్,సారయ్య,స్వామి,సురేష్,రవి ఎన్నికైనట్లు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సభ్యులు పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చిన్న స్వామి మాట్లాడుతూ మాష్టీ కుల హక్కుల సాధనకు సంఘం సభ్యుల సహకారంతో పోరాడుతామని హామీ ఇచ్చారు.మెదక్ జిల్లా మాస్టి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర స్టేట్ కమిటీ ఉపాధ్యక్షుడు బుద్ధుల స్వామి పాల్గొన్నారు.

## 4 నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్):** ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బందికి నాలుగు నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ రమేష్.కు ఏఐటీయూసీ నాయకులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రాజ్యం వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ హౌస్ కీపింగ్ పేషెంట్ కేర్ సిబ్బందికి నాలుగు నెలల వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వీరందరికీ వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని లేనియెడల రేపటినుండి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా నాయకులు చిరంజీవి, ఆనంద్, భాగయ్య, అశోక్, కార్మికులు భారతి, ఏలీషా, సుజాత, లక్ష్మి, యశోద, కవిత, ప్రారమ్మ, రాములు, బాలమ్మ, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్):** సంగారెడ్డిలో ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకుల మీడియా సమావేశంలో ప్రభు గౌడ్ మాట్లాడుతూ బీసీలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తున్నామన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు సంగారెడ్డి లోని బీసీ కార్యాలయం వైయస్సార్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, చెదురుపా ప్రభు కూడా ఆధ్వర్యంలో బీసీ నాయకుల మీడియా సమావేశం లో ప్రభు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎలియాస్ చింతపండు నవీన్ బీసీలను అడ్డుపెట్టుకొని తన స్వప్రయోజనాల కోసం సభలో చేసిన వ్యాఖ్యలను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బీసీ ఉద్యమాలలో ఏనాడు పాల్పంచుకొని అతను తన సొంత లాభాల కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కిష్టయ్య గోకుల్ కృష్ణ, సుధాకర్ గౌడ్, రాజు యాదవ్, వికాస్, శేఖర్, దాసు పాల్గొన్నారు.

## బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా కొండల్ రావు



**శివంపేట్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా శివంపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కొండల్ రావును బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివంపేట్ బిజెపి మండల అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రధాన కార్యదర్శి అశోక్, మెదక్ జిల్లా కౌన్సిల్ నెంబర్ శ్రీధర్ గౌడ్, బిక్షపతి పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల ఐక్యత కోసం జిల్లా పర్యటన

- 17 మండలాల్లో పర్యటించిన జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్
- 9 రోజుల పాటు సాగిన పర్యటన విజయవంతం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 5(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని 3 డివిజన్లు 17 మండలాల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ చేపట్టిన జిల్లాపర్యటన విజయవంతంగా పూర్తయింది. 9 రోజులు పర్యటనలో ముఖ్యంగా ఫోటోగ్రాఫర్లకు తలెత్తే సమస్యలు...రేట్ల సమస్య, ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రాఫర్ల మధ్య పోటీ తత్వం, దానితో రేట్ల క్రమబద్ధీకరణ లేకపోవడం, సీనియర్లు-జూనియర్లు అని తేడా ఉండి వారిలో అనైక్యత ఏర్పడదం.మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి మెంబర్షిప్ ఉంటే ఫోటోగ్రాఫర్లకు చేకూరే ప్రయోజనాలు, లాభ నష్టాలు మరియు కుటుంబ భరోసా లో ఉంటే దాని యొక్క ప్రతి ఫలాలు ఎలా ఉన్నాయి దాని యొక్క తీరు తెన్నులు ఏంటి అనేది తెలియజేయడం జరిగింది. ఈ పర్యటన సుమారుగా 3 డివిజన్ కలుపుతూ కొండా పూర్ మండలం, సదాశివపేట పట్టణం, మునిపల్లి మండలం, చౌటకూర్ మండలం, జరాసంఘం మండలం, రాయికోడు మండలం, పుల్కల్ మండలం, జోగిపేట్ పట్టణం. వట్పల్లి మండలం, చివరగా నారాయణఖేడ్ మండలము పట్టణము, డివిజన్లోని 5 మండలాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈపర్యటనలో జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కోశాధికారి పుట్టి బాలరాజు, మా వెంట నడిచిన, జిల్లా సంయుక్త కార్యదర్శి మోహన్ జయరాబాద్ పట్టణ అధ్యక్షులు రాజు,రాయికోడు మండల అధ్యక్షులు రాజు గారికి, కొండాపూర్ మండల అధ్యక్షులు కర్ణం నాగేశ్వరరావు సదాశివపేట పట్టణ అధ్యక్షులు నాగుల విజయ్ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు అన్న కి, వట్టిపల్లిమండల అధ్యక్షులు నాగరాజు కి, జోగిపేట పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ కి, మినిపల్లి మండల అధ్యక్షులు వెంకట్ కి, జిల్లా ముఖ్య సలహాదారు వెంకట్ కి,నారాయణఖేడ్ అధ్యక్షులు స్వామి అంజి ,కంది మండల అధ్యక్షులు బాలు, సంగారెడ్డి జిల్లా ముఖ్య సలహాదారులు మంత్రి రాజేందర్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్ మరియు మాతో నడిచిన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కి , వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు, మరియు జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ముఖ్య సలహాదారులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగంలో అభివృద్ధి చెందాలి

### దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి




**చేగుంట, ఫిబ్రవరి 05 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ అర్ ఇకో ఎలక్ట్రికల్ వెహికల్ షో రూమ్ ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపాధి రంగాలను ఎన్నుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ మొజామిల్ , యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సంధ్రుగు శ్రీకాంత్,సాయికుమార్,బాస రాజు,సంధ్రుగు రాజు, కృష్ణ పాల్గొన్నారు

## 12న జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుని ఎన్నికకు నోటిఫికేషన్

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 05 (సిరి న్యూస్) :** ఈనెల 12వ తారీఖున జిల్లా ఆర్యవైశ్య మహాసభ నిర్వహించబడనని జిల్లా అధ్యక్షులు బొర్రెపు శ్రీనివాస్ గుప్తా ఒక ప్రకటనలో తెలియజేసారు. 2025-26 సంవత్సరానికి గాను మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల నోటిఫికేషన్ బుధవారం నాడు విడుదల చేశారు. అధ్యక్ష బరిలో ఉన్నటువంటి అభ్యర్థులు ఈ నెల 9వ తేదీన నామినేషన్లు సమర్పించాలని కోరారు. పోటీ చేయు అభ్యర్థులు తుప్రాన్ డివిజన్ పరిధి కి చెందిన వారు మాత్రమే అర్హులన్నారు. బరిలో నిలిచే అభ్యర్థులకు ఎలాంటి నేర చరిత్ర ఉండరాదని అట్టి వారు పోటీకి అనర్హులని ప్రకటించారు. అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించి బరిలో నిలువాలని సూచించారు.

## చేతలతో తన సేవా గుణాన్ని చాటుకున్న డ్రాయింగ్ మాస్టర్

### జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



**గజ్వేల్, ఫిబ్రవరి 5(సిరి న్యూస్):**గజ్వేల్ పట్టణం బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సమస్య తలెత్తింది. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న అరకొరగా వస్తున్న పాఠశాలలో సంపు లో నిలువ చేసిన నీటిని పాఠశాల అవసరాలకు వినియోగిస్తున్నారు. చంపులో నిల్వ ఉన్న నీరు పైకప్పు లేకపోవడంతో నీరు కలుషితమైంది. మంచినీటి సమస్యను గుర్తించిన పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాలమాకుల ప్రవీణ్ కుమార్ తన స్వంత ఖర్చులతో బోరుబావి తవ్వించారు. బుధవారం రోజు మోటార్ బిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించి మంచినీటి సౌకర్యాన్ని వాడుకలోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరై మంచినీటి సుజల స్రవంతి తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది చెప్పే వాళ్ళు ఉంటారు కానీ పాలమాకుల ప్రవీణ్ కుమార్ చేతలతో తన యొక్క సేవా గుణాన్ని చాటుకున్నారని అభినందించారు. అదేవిధంగా మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ నిస్వార్థ సేవకు ప్రవీణ్ కుమార్ ప్రతీక అని కొనియాడారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న దీర్ఘకాలిక నీటి సమస్యను గుర్తించి చిన్నారి బావి భారత పౌరులకు శాశ్వత మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన అపర భగీరథుడు డ్రాయింగ్ మాస్టర్ పాలమాకుల ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి ప్రవీణ్ కుమార్ సేవా తత్పరతను కొనియాడుతూ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సేంద్రియ ఎరువులతో భూములు సారవంతం





**ఝరాసంగం ఫిబ్రవరి 5 సిరి న్యూస్:** పంటలు సాగుకు సేంద్రియ ఎరువులను వాడితే భూములు సారవంతంగా ఉండడంతో ఆహారపు ధాన్యాలు కలుషితం కావని డిడిఎస్ డైరెక్టర్ గిరిధర్ బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిల్కేపల్లి గ్రామంలో డిడిఎస్ ఆధ్వర్యంలో పాత పంటలను స్టాళ్లలో ఏర్పాటు చేసి ఎడ్లబండ్లపై ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పంటలైన సజ్జలు, రాగులు, సమాలు, తైదలు, జొన్నల వంతు చిరుధాన్యాలను కారంగా తీసుకుంటే ఎంతో ప్రయోజనం అన్నారు పాత పంటలలో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయన్నారు.

ప్రస్తుతం పట్టణంలో చాలా మంది ప్రజలు పాత పంటల ఆహారం పైనే ఆసక్తి చూపుతున్నారాన్నారు. డి డి ఎస్ మహిళలు సుమారు 45 సంవత్సరాల నుంచి పాత పంటల జాతరను నిర్వహి స్తున్నరన్నారు. వీటిని రోజు ఆహారంగా తీసుకుంటే రోగాలు దరిచేరమన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్ వినయ్ కుమార్, డిడిఎస్ మహిళా సంఘాల సభ్యులు నర్సమ్మ, చుక్కమ్మ, చిన్న నరస మ్మ, గ్రామస్తులు మొగులమ్మ సంపత్ కుమార్ నర్సింలు ప్రహల్లా పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో 200మందికి పరీక్షలు



**సదాశివపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్):** శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ సౌజన్యంతో శ్రీ అయ్యప్ప సేవా సమితి సదాశివపేట నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ కీర్తిశేషులు నరసింహ రావు గురుస్వామి, ఓదెల ప్రభు గురుస్వామి, ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం లో సదాశివపేట పట్టణ ,చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు 200 మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు.ఈ కంటి పరీక్షలు చేయించుకొని అవసరం ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని, ఉచిత కంటి పరీక్షల్లో అవసరం ఉన్నవారికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోనే శంకర్ గురు స్వామి, కార్యదర్శి ఓదెల విలాస్, ఉపాధ్యక్షులు ఆర్ఐ సుధాకర్ గురుస్వామి, రవీందర్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# చదువుతోపాటు ఆటలలో మంచి ప్రావీణ్యంను సాధించాలి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 5 సిరి న్యూస్:** చదువుతోపాటు ఆటలలో మంచి ప్రావీణ్యమును సంపాదించాలని హెటిరో పరిశ్రమ సీనియర్ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మున్సిపాలిటీలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోగణతంత్రదినోత్సవంసందర్భంగా నిర్వహించిన క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకుబుధవారంనాడుబహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతివిద్యార్థిచదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ప్రావీణ్యం సంపాదించాలని అన్నారు. చదువుతోపాటు ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాల స్థాయిలో చక్కగా చదివి ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని అన్నారు. మండల ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు మాట్లాడుతూ విజేతలకు ప్రతి సంవత్సరం ప్రతి పాఠశాలకు ఈ విధంగా కనీస వసతులు తీరుస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు వారిని అభినందించారు వారి సేవా దృక్పదము సమాజానికి ఎంతో అవసరం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం భాస్కర్ రావు, సంపత్ శ్రీనివాస్, ప్రసాద్, విశ్వనాథ్, యేసు పాదం, విద్యార్థులు పాల్గొన్నారు.

# హలో మాదిగ.. చలో హైదరాబాద్ నిలిపివేత



**హత్నూర, ఫిబ్రవరి 5 సిరి న్యూస్ :** మహా జననేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఈ నెల ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వేల గొంతులు మహా ప్రదర్శన ర్యాలీని తాత్కాలికంగా నిలిపి వే యడం జరిగిందని ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గందగల ప్రసాద్ మాదిగ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో తలపెట్టిన లక్ష డబ్బులు వేల గొంతులు మహాప్రదర్శన ర్యాలీని తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిం దన్నారు. ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం మాదిగల జనాభా కంటే రిజర్వేషన్ తక్కువ కేటాయించారని జనాభా ప్రకారం మాదిగలకు సుమారుగా 11 శాతం రావాల్సిందే అన్నారు. కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 32 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు తొమ్మిది శాతం కేటాయించడంపై బాధాకరమన్నారు. మహాజన నాయకుడు మందకృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారని ఏ సమయంలో నిర్ణయం తీసుకొని పిలుపునిచ్చిన యావత్ ప్రజానీకం మాదిగలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయ కులు ఉత్తర గళ్ళ రాజు, మండల ఇన్చార్జి నల్లోల్ల మొగులయ్య, చిలబ్ చెట్టి ఎల్లయ్య, తుమ్మల రాజు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 5 ( సిరి న్యూస్ ):** మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించిగా వారి కుటుంబ సభ్యులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నివాసం వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మనో ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమం లో సంగారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరమాళ్ళ నర్సింలు, నర్సింగ్ రావు, తదితరులు ఉన్నారు..

# జాయ్ డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**దాశివపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్):** సదాశివపేటలో డాక్టర్ జశింత్ కుమార్ ఏర్పాటుచేసిన జాయ్ డెంటల్ క్లినిక్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. జాయ్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ జశింత కుమార్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు కళింపటేల్, బిఆర్ఎస్ నాయకులు శమీ, పెద్ద గౌడ్, రాజు, 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ, నాని,రఘు గౌడ్, కాజా జబ్బర్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో కేతకి ఆలయ అర్చకుల పుణ్యస్నానం



**ఝరాసంగం ఫిబ్రవరి 5 సిరి న్యూస్:** ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా అంగరంగ వైభవంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా.. ఈనెల 13వ తేదీన ప్రారంభం అయింది. మహా శివరాత్రి సందర్భంగా వచ్చే నెల 26వ తేదీతో ముగియనుంది. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు.మండల పరిధిలోని కేతకి ఆలయ అర్చకులు వీరేశం స్వామి, మల్లేశం స్వామి, శివకుమార్ స్వామి కుంభమేళ ప్రయాగ్ రాజ్ కు చేరుకొని వెళ్లి అక్కడ నదిలో స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు.

# క్రీస్తు బోధనలు ప్రేమ తత్వానికి ప్రతీకలు

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**పాపన్నపేట, ఫిబ్రవరి 5 సిరి న్యూస్:** ఏసు క్రీస్తు బోధనలు ప్రేమ తత్వానికి ప్రతీకలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మిన్పూర్ చర్చి. వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల మెదక్ లో ప్రసిద్ధి చెందిన చర్చి అభివృద్ధికి, కసిన సౌకర్యాల కోసం రూ.30 లక్షలు మంజూరి చేసినట్లు చెప్పారు. మిన్పూర్ చర్చికి అభివృద్ధికి కూడా కృషి చేస్తామన్నారు. ఏడుపాయల ఆలయానికి డబల్ రోడ్డు కోసం రూ.35 లక్షలు మంజూరి చేశామన్నారు. మెదక్ ను ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ర్యూటెన్ మార్క్, ప్రిసిల్లా వరిమల రూబెన్, విన్స న్, జయానంద్ సాలమన్రాజ్, విమల్ కుమార్, ప్రభు కిరణ్, విల్సన్, జార్జ్ ఎబెనెజర్ రాజా, అనిల్ కుమార్, డాక్టర్ దయానంద్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడి శ్రీనివాస్ చౌదరి, క్రీస్తుదాస్, రత్నయ్య, బాబర్ పటేల్, నాగరాజు విజయకుమార్, దావీద్, ఆంద్రయ్య, ప్రశాంత్, ఆకుల శ్రీను, శ్రీకాంతఅప్ప... పార్శి నర్సింలు, ఇంద్రసేనారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ నాగరాజు, ఖాజా, మోహన్, నరేందర్ గౌడ్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు జర్నలిస్ట్ డైరీ అందజేత



**సంగారెడ్డి, ఫిబ్రవరి 5( సిరి న్యూస్):** సంగా రెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. రూపొందించిన నూతన సంవత్సర డైరీని సంగా రెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు శివశంకర్ రావులకు అందించిన జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయినాథ్. ఈ కార్యక్రమంలో జీ.వి శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, నర్సింలు, కసిని శ్రీకాంత్, జర్నలిస్టులు విజయరాజు, లక్ష్మణ్, బొట్టు యాదగిరి, పి.వి రావు, పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా లక్ష పుష్పార్చన



**కొల్చారం, ఫిబ్రవరి 5 సిరి న్యూస్ :** కొల్చారం మండలం పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం, లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ శ్రీ మాదానంద స్వామి మాట్లాడుతూ భక్తి భావంతో దైవ మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటూ సంప్రదాయాలను పాటించాలని అన్నారు. ప్రతి సంవత్సరం సంవత్సరం పూజా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పట్వారి ప్రసాద్ పంతులు, ఆలయ పురోహితులు శ్రీనివాస్ శర్మ, కృష్ణ శర్మ, ది బందర్ పంతులు గ్రామ ప్రజలు యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# సైబర్ నేరాలతో జాగ్రత్త

- మొబైల్ ఫోనే కొంప ముంచుతుంది
- విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్







**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 5(సిరి న్యూస్):** సైబర్ జాగృత దివాస్ ను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ పట్టణం లో గల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ డిఎస్పి సుభాష్ చంద్రభోస్ఆధ్వర్యంలోబుధవారంనాడు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా వీటిలో క్రిప్టో కరెన్సీ మోసాలు, జంప్ డిపాజిట్ స్కామ్స్, మల్టీ లెవెల్ మార్కెటింగ్, డిజిటల్ అరెస్ట్ వంటి నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ లతో ఉపయోగాలతో పాటు అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ పట్టణ సిఐ నాగరాజు, ప్రిన్సిపల్ తారా సింగ్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్ పాస్



- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు
- పాల్గొన్న టిజిఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 5 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డిలో టిజిఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు నిర్వహించారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా అసెంబ్లీలో బిల్ పాస్ అయిన సందర్భంగా సంగా రెడ్డిలో టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు.. టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల దగ్గర మాట్లాడుతూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు బీసీ కులగణనను, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా అసెంబ్లీలో బిల్ పాస్ అయిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉప ముఖ్యమంత్రి , మంత్రి వర్గ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ కొత్త వస్త్రాలు వద్ద సంబ రాలు జరుపుకున్నారు. కార్యక్ర మంలో భాగంగా సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంత కిషన్ ఆంజనేయులు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్ మరియు కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ మోతిలాల్ నాయక్ సిద్దన్న కిరణ్ గౌడ్ శ్రీనివాస్ బక్క బలరాం ప్రవీణ్ కుమార్ సందీప్ రెడ్డి మహేష్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ వాణి కుతుబ్షాహిర్ అడ్డు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కేంద్రీయ విద్యాలయానికి అనువైన స్థలాన్ని గుర్తించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశాలు



**మెదక్ ప్రతినిధి , ఫిబ్రవరి 05 (సిరి న్యూస్):** జిల్లాలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం కొరకు అనువైన స్థలాన్ని గుర్తిం చే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. బుధవారం నాడు మెదక్ మం డల పరిధిలో పాతూరులో ఆర్డిఓ రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ లతో కలిసి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతూరులో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టేందుకు భూమిని గుర్తించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, సంబంధిత నివేదికలు తయారు చేసి వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.